క్లుప్తంగా

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



బోధన్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సీఐటీయూ అనుబంధం తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంమోహన్‌రావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో నిర్వహించిన యూనియన్ జిల్లా రెండో మహాసభకు విచ్చేసి ఆయన మాట్లాడారు. . యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, నూర్జహాన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ ,జిల్లా ప్రతినిధులు, కార్మికులు ఉన్నారు.

ఏకచక్రేశ్వర ఆలయంలో మైనంపల్లి పూజలు



బోధన్‌రూరల్ : పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోశాలను సందర్శించి గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోశాల ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి ఇంటికి వెళ్లి కలిశారు. నాయకులు, పట్టణ పెద్దలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి గ్రామస్తుల చేయూత



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన సూరినీడ గణేష్ కుటుంబానికి గ్రామస్తులు సోమవారం చేయూతనిచ్చారు. గణేష్ ఇటీవల నవరాత్రి ఉత్సవాల్లో పనుల చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డాడు. జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. గ్రామానికి చెందిన ఎన్నారైలు వాట్సాప్ మాధ్యమంలో స్పందించి మొత్తం రూ.2 లక్షల 19 వేలు సేకరించారు. ఆస్పత్రి వ్యయాలకు రూ.లక్షా 80 వేలు ఇవ్వగా మిగిలిన రూ.39 వేలను గణేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కమ్మరి రాజేందర్, వీడీసీ సభ్యులు కొంద్ర రంజిత్, మీనుగు రాజేశ్వర్, సారంగి శాంతి కుమార్, చరణ్ కుమార్, దాసరి శ్రీకాంత్, చిన్నయ్య, భూమేశ్వర్, గంగా మోహన్, గంగాధర్, బట్టు సురేష్, పోశాద్రి, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2కు ఎంపికైన పెర్కిట్ యువకుడు



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిదిలోని పెర్కిట్‌కు చెందిన దొండ రాంకిషోర్ ఆదివారం విడుదల చేసిన గ్రూప్–2 ఫలితాల్లో 388 మార్కులతో రాష్ట్ర వ్యాప్తంగా 163 ర్యాంకు సాధించి అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ కొలువుకు ఎంపికయ్యాడు. గతంలో గ్రూప్–4 ద్వారా జిల్లా కేంద్రంలోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం గ్రూప్–2 ఫలితాల్లో అదే శాఖలో ఏసీటీవోగా కొలువు సాధించడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి/బాల్కొండ: కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం పంపిణీ చేశారు. 9 మంది బాధితులకు కలిపి మంజూరైన రూ. 2.29 లక్షల చెక్కులను నాయకులు అందించారు. కొమ్ముల రవీందర్‌రెడ్డి, తిప్పిరెడ్డి శ్రీను, బోనగిరి లక్ష్మణ్, అవారి సత్యం, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలో 11 మంది బాధితులకు కలిపి మంజూరైన రూ. లక్ష 39 వేలు, వేంపల్లిలో ముగ్గురు బాధితులకు కలిపి రూ.61 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

కుల నిర్మూలన సదస్సు

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని వెల్మల్ గ్రామంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోమవారం కుల నిర్మూలన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ సత్యశోధక్ సమాజ్ ఏర్పడి 152 సంవత్సరాల సందర్భంగా సదస్సులు నిర్వహిస్తున్నమన్నారు. రాజలింగం బైన మల్లయ్య, గంగారాం, గంగాధర్, రమేష్, రాములు తదితరులున్నారు.

ఒక్కేసి పువ్వేసి చందమామ



వీరన్నగుట్టలో ఇళ్ల ముందు బతుకమ్మలతో మహిళలు



ఆర్మూర్‌లోని లక్ష్మీనారాయణ మందిరంలో..



ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయంలో

రెంజల్/ఆర్మూర్‌టౌన్/బోధన్‌టౌన్/పెర్కిట్ : బోధన్ పట్టణంలోని పలు కాలనీల్లో, పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం బల్దియా కార్యాలయ ఆవరణలో సద్దుల బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పూలతో బతుకమ్మలు పేర్చి ఆర్పీలు, మహిళా సంఘాల గ్రూపు సభ్యులు బతుకమ్మ ఆడి పాడారు. మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మెప్మా టీఎంసీ శ్రీనివాస్ ఉన్నారు. రెంజల్ మండలం వీరన్నగుట్టలో, ఆర్మూర్‌తో పాటు అలూర్ మండలంలో, ఆర్మూర్ పట్టణంలో క్షత్రీయ మహిళా మండలి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



బోధన్ బల్దియా కార్యాలయ ఆవరణలో .. ఆర్పీలు, డ్వాక్రా సంఘాల సభ్యులు



వేల్పూర్‌లో.. ఎమ్మెల్యే వేముల సతీమణి నీరజారెడ్డి



శక్కర్‌నగర్ కాలనీలో చిన్నారులు



పెర్కిట్‌లో..



శక్కర్ నగర్ కాలనీలో..



నవీపేట : నాళేశ్వర్‌లో ..

అర్హులకు ‘డబుల్’ ఇళ్లు కేటాయించాలి

- ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చిన అంకాపూర్ గ్రామస్తులు



ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఆర్మూర్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో అర్హులను తొలగించి అనర్హులైన 21 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించారని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బీ.దేవరాం ఆరోపించారు.ఈమేరకు ఇళ్ల పంపిణీపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ నుంచి అంకాపూర్ గ్రామస్తులతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియాకు ఫిర్యాదు చేశారు. ధర్నాలో ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బీ. కిషన్ ఏఐయూకేఎస్ నాయకులు లింబాద్రి, నిమ్మల నిఖిల్, రఫీ, తోకల పోశెట్టి, సద్దాం, రాజమణి, ఎత్తరి రాజు, గాండ్ల భోజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్నత రాజకీయ పదవులు కల్పించాలి

ఎస్సీ, ఎస్టీలకు పదవులు కల్పించాలి..

రెంజల్(బోధన్): ఎస్సీ, ఎస్టీలకు ఉన్నత రాజకీయ పదవులు కల్పించాలని డివిజన్ బహుజన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రెంజల్ నిర్వహించిన సమావేశంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ డివిజన్ కో–కన్వీనర్ నీరడి రవి(ఎస్సీ), బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సిరివేసు సంతోష్(బీసీ), గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ ప్రవీణ్‌నాయక్(ఎస్టీ)లు మాట్లాడుతు మండల వ్యవస్థ ఏర్పడి సుమారు 40 సంవత్సరాలు గడుస్తున్నా రెంజల్ మండలంలోని ఎస్సీ, ఎస్టీలకు ఎంపీపీ, జెడ్పీటీసీ వంటి ఉన్నత పదవుల మాత్రం వరించడం లేదన్నారు. నియోజకవర్గంలోని బోధన్, ఎడపల్లి, నవీపేట్ మండలాల నుండి గతంలో ఎంపీపీలుగా పని చేశారని గుర్తు చేశారు. మారుమూల మండలమైన రెంజల్‌లో బహుజనులకు అవకాశం అందిస్తే మరింత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. సుభాష్, సాయిలు తదితరులున్నారు.



బోధన్‌లో వినతిపత్రం అందిస్తున్న బహుజన నాయకులు

మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సోమవారం మహిళ సంఘాల సభ్యులు భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా పీఆర్ ఏఈ షరీఫ్ మాట్లాడుతూ.. భవనానికి రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్, మధు, తదితరులున్నారు.

జంబి హనుమాన్ ఆలయ ధర్మకర్తల మండలి నియామకం



సన్మానం పొందిన ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ధర్మకర్తల మండలిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ రేగుల సత్యనారాయణ, డైరెక్టర్లు నూతుల నారాయణరెడ్డి, రమణ, జంగిడి భోజన్న, చిట్యాల నవీన్, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఆలయ పూజారి నందకిషోర్‌ల చేత దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలకవర్గాన్ని దేవాదాయ శాఖ ఈవో రవీందర్ సన్మానించారు. అలాగే నూతన చైర్మన్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, పీసీసీ మాజీ కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్, కాట్ పెల్లి వెంకట్ రెడ్డి, రేగుల్ల గంగా ప్రసాద్‌లు సన్మానించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ హరిత రాణి, గోపి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి వడ్లకు బోనస్ చెల్లించాలని తీర్మానం



దూపల్లిలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ భూంరెడ్డి

రెంజల్(బోధన్): యాసంగి సీజన్‌లో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ చెల్లించాలని రెంజల్ మండలం దూపల్లి మహాజన సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సొసైటీ చైర్మన్ భూంరెడ్డి అధ్యక్షతన సోమవారం కార్యాలయంలో మహాజన సభ నిర్వహించారు. వానాకాలం సీజన్‌లో పండించిన ధాన్యం రావడానికి ముందుగానే కొనుగోలు కేంద్రాలను సిద్ధంచేయాలని, రైస్‌మిల్లుల్లో అభ్యంతరాలు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు తీర్మానించారు. భూంరెడ్డి మాట్లాడుతు దూపల్లి సొసైటీ లాభాలా బాటలో నడుస్తుందని,ఇది అందరి సహకారంతో సాధ్యమైందన్నారు. సీఈవో సంవత్సర జమా, ఖర్చులను సభలో చదివి వినిపించారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు సాయరెడ్డి, బాబులు, డైరెక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

రుద్రూర్: ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. రుద్రూర్ మండలం రాయకూర్, రుద్రూర్ సింగిల్ విండో మహాజనసభలను సోమవారం సంఘ అధ్యక్షులు బి.సంజీవరెడ్డి , పి. సంఘమేశ్వర రావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సంఘ లావాదేవీలు, ఆదాయ వ్యయాలపై చర్చించారు.పోతంగల్ మండల కేంద్రంలో సోమవారం విశాల సహకార సంఘం 91వ మహాజన సభను స్పెషల్ ఆఫీసర్లు రియాజుద్దిన్, వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత మహాజన సభలో చేసిన తీర్మానాలు అమలుకు నోచుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు సన్న ధాన్యానికి వెంటనే బోనస్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. మహాజన సభల్లో విండో డైరెక్టర్లు , సంఘ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



వేల్పూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వేల్పూర్: మొక్కజొన్న, సోయాబీన్ పంటల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని వేల్పూర్ మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మల్కన్నగారి మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి నోముల నర్సారెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు బేల్దారి నవీన్, ఇతర నాయకులు సోమవారం వేల్పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. నాయకులు బద్దం రాజారెడ్డి, శ్రీధర్‌గౌడ్, పెద్దొల్ల నాగేష్, ప్రవీణ్,కృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డి,వెంకట్‌రెడ్డి, బాస గంగాధర్ పాల్గొన్నారు.

ఓంకార రూపిణి.. క్లీంకార వాసిని



ఆర్మూర్‌లోని శాస్త్రీనగర్‌లో సరస్వతి ఆలయంలో అమ్మవారు



శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో సరస్వతి యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



కొటార్మూర్‌లో దుర్గామాత, శివుడు, పోతరాజు వేషధారణలో చిన్నారులు



పడగల్‌లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన మహిళలు



మిర్దాపల్లి గ్రామంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

ఆర్మూర్‌టౌన్/పెర్కిట్/వేల్పూర్/వర్ని/రుద్రూర్/బాల్కొండ/ఆర్మూర్/నవీపేట : ఆర్మూర్, బాన్సువాడ, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో మండపాల వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత సోమవారం సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. మూల నక్షత్రం కావడంతో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద సామూహిక కుంకుమార్చనలు, అన్నదానాలు నిర్వాహకులు చేపట్టారు. రుద్రూర్ మండలం రాణంపల్లి గ్రామంలో దుర్గామాత వద్ద చండీ హోమం, ఆర్మూర్ శ్రీ లక్ష్మీనర్సింహ ఆలయంలో సరస్వతి యజ్ఞం నిర్వహించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో బోనాలు తీశారు. ఆర్మూర్ పట్టణం పెర్కిట్–కొటార్మూర్‌లో దేవి యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవ రాత్రి వేడుకల 25వ వార్షికోత్సవాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. దుర్గామాత, శివుడు, పోతరాజుల వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



వర్ని మండల కేంద్రంలో సరస్వతి మాత పూజ చేస్తున్న విద్యార్థులు



రుద్రూర్ మండలం రాణంపల్లిలో చండీ హోమంలో పాల్గొన్న భక్తులు



నవీపేటలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు

లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోవాలి



బోధన్: ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ఇళ్లను కట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో ఇద్దరు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 10 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పంపిణీ చేశారు.పార్టీ గ్రామ అధ్యక్షుడు కిషోర్, సీనియర్ నాయకులు విజయ్‌కుమార్ గౌడ్,కిషన్ గౌడ్, జహీరుద్దీన్, లింగం, మిద్దె చిన్నయ్య,చిక్కెల లక్ష్మణ్, లింగం, మోహన్, రాజాగౌడ్, సత్యనారాయణ,షేక్ తాహెర్,తదితరులు పాల్గొన్నారు.

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

- ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ నర్రా వెంకట శివకుమార్



మాట్లాడుతున్న నర్రా వెంకట శివకుమార్



రుద్రూర్‌లో మాట్లాడుతున్న సోమయాజులు

బోధన్‌టౌన్(బోధన్): హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ఆర్ఆర్ఎస్ ఇందూర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ నర్రా వెంకట శివకుమార్ అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలోని రామాయలంలో ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ్ బస్తీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ నేడు అనేక దేశాల్లో పనిచేస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.

రుద్రూర్: దేశ సేవలో, ధర్మాన్ని కాపాడుకోవడంలో సంఘటితం కావాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతీయ ప్రచారక్ పొన్నంపల్లి సోమయాజులు అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండల స్వయం సేవక్ సంఘ్ సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

పంట నష్ట పరిహారం చెల్లించాలి

- సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు తెలంగాణ రైతు సంఘం నాయకుల వినతి



బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో మాట్లాడుతున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు

బోధన్: అధిక వర్షాలు, వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా, డివిజన్ ప్రతినిధు లు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం పట్టణ కేంద్రంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కలిసిన వారు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. గంగాధర్‌అప్ప మాట్లాడుతూ జిల్లాలో వరదాలతో రైతులు కోలుకోలేని విధంగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటకు ఎకరానికి రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా ప్రతినిధులు దేవేందర్ సింగ్, నాగలక్ష్మి, ముత్తెన్న, పద్మ, భీమయ్య,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

రెంజల్(బోధన్): నీలా గ్రామాన్ని ముంపు గ్రామంగా అధికారులు ప్రకటించి, నష్ట పరిహారం అందించాలని కోరుతు నీలా గ్రామ రైతులు సోమవారం తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. రైతులు ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి తరలివచ్చి వినతిపత్రం అందించారు. గోదావ రి బ్యాక్ వాటర్ నీలా వరకు చేరుకుంటుందని వివరించారు. అధికారులు స్పందించి న్యాయం చేయా లని కోరారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు యోగేశ్, రైతులు గంగాధర్, లక్ష్మణ్, సంతోష్, రాజేందర్, నఫీర్, ఖాజా మొయినోద్దీన్, ఖలీం తదితరులున్నారు.

ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ఆర్మూర్: భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చె ల్లించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాల యం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో సోమ వారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడి పెట్టి నెల రోజుల్లో చేతికి వచ్చే సమయానికి పంట అంతా నష్టపోయి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఎకరానికి రూ.25 వేలకు తగ్గకుండా నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు. ధర్నాలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తొగటి భూమన్న, సీఐటీ ఆర్మూరు మండల కన్వీనర్ కోతాడు ఎల్లయ్య, రైతులు శేపూర్ సాయన్న, ఆలకుంట సాయిలు, చిన్నయ్య, ఎల్లయ్య , గుండేటి శంకర్, ఓంకార్, గంగారం, విడగొట్టి సాయిలు, తదితరు లు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో ధర్నా చేస్తున్న నాయకులు

ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

నవీపేట: వరద ఉధృతితో పంటలను కోల్పోయిన తమను ఆదుకోవాలని మండలంలోని యంచ, అ ల్జాపూర్, నందిగామ రైతులు సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌కు వినయ్‌కృష్ణారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వరద ఉధృతితో చేతికొచ్చిన పంట లు కళ్లముందే నాశనం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నందిగామ తీరంలో అక్రమంగా వెలసిన చేపల చెరువులను తొలగించాలని కోరారు.

- **ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయొద్దు**

రుద్రూర్: ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయవద్దని పోతంగల్ తహసీల్దార్ గంగాధర్ సూచించారు. పోతంగల్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లను సోమవారం పోలీసులతో కలిసి తొలగించారు. త్వరలోనే సర్వే చేసి హద్దులు గుర్తిస్తామని అన్నారు. అప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని తహసీల్దార్ సూచించారు. వారితో ఆర్ఐ, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.